వైభవంగా బోనాల సంబరాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలోని రేణుకా ఎల్లమ్మ అమ్మవారి బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. క్యాంపస్‌లో నివాసం ఉండే ఉద్యోగులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. డప్పుల చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో క్యాంపస్ మార్మోగింది. నైవేద్యాలతో పాటు బోనాలు సమర్పించిన అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధన చేశారు. ఉద్యోగులు, విద్యార్థులతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి.

తులసీనగర్‌లో..

హైదర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బోనాల పండుగ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసీనగర్, ఉజ్జయినీ మహాకాళినగర్‌లో వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.

తొట్టెల ఊరేగింపు..

హైదర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ మహాకాళినగర్‌లో బోనాల జాతర సందర్భంగా ఆశానగర్ దాతి రమేష్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత హాజరై ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానికులు నాగరాజు, శ్రీను, సూరిబాబు, శ్రీనివాస్, సత్యనారాయణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మహాకాళినగర్‌లో..

ఖైల్‌కాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని పెద్దమ్మతల్లి దేవాలయంలో బెస్త గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఐఎస్‌టీయూసీ కార్యాలయం నుంచి దేవాలయం వరకు డప్పులు, పోతురాజుల విన్యాసాల నడుమ మహిళలు పెద్దఎత్తున బోనాలు తీసకెళ్లి పెద్దమ్మతల్లికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో పాల్గొన్న భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ పుష్పానగేష్ యాదవ్ పెద్దమ్మతల్లి దేవాలయంలో జరిగిన విశేషపూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి



పెద్దమ్మతల్లికి సమర్పించేందుకు బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

ఇందిరానగర్‌లో..

రాయదుర్గం, జూలై 13(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి ఇందిరానగర్‌లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు చేసి ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సందీప్‌రెడ్డి, లింగంగౌడ్, పవన్‌కుమార్, నరేంద్రరెడ్డి, నరేష్‌రెడ్డి, సుమన్, ప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్‌నగర్ కాలనీలో..

గచ్చిబౌలి, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఆదర్శ్‌నగర్ కాలనీలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. డివిజన్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్, రాజుముదిరాజ్, రాజేశ్వరమ్మ, డాకయ్యగౌడ్, స్థానికులు పాల్గొన్నారు.



జేఎన్‌టీయూలోని రేణుకా ఎల్లమ్మ అమ్మవారు



జేఎన్‌టీయూ బోనాల వేడుకల్లో పోతురాజుల విన్యాసాలు



తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్‌నేత



జేఎన్‌టీయూలో అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వస్తున్న మహిళలు



అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): శ్రీరాంనగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శ్రీరామనగర్, సాయిచరణ్‌కాలనీ, ఇంద్రాహిల్స్, హెచ్‌ఎంటీహిల్స్‌లో విద్యుత్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అరుణసొసైటీ, జయనగర్, మాధవీనగర్‌లో విద్యుత్ ఉండదని అధికారులు వెల్లడించారు.

కామాక్షి బ్రాహ్మణ సంఘం వార్షిక సమావేశం



సమావేశంలో పాల్గొన్న సంఘం సభ్యులు

హైదర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వార్షిక విస్తృతస్థాయి సమావేశాన్ని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కామాక్షి విద్యా పథకం 2025 సంవత్సరానికి ఉపకార వేతనాల దరఖాస్తుల పరిశీలన, ఆర్థిక వనరుల పంపిణీ వంటి అంశాలపై చర్చించారు. అనంతరం నిర్వహించిన అమెరికాకు చెందిన ప్రముఖ బాల కర్నాటక సంగీత నిపుణుడు అమోఘ సంకల్ప గాత్ర కచేరీ విశేషంగా ఆకట్టుకుంది. కార్తికేయ మృదంగం, వయోలిన్ రాజగోపాల్ సహకారం అందించారు. కార్యక్రమంలో జీఆర్‌కే మూర్తి, పార్వతి, సుధాకర్, వివేక్, శ్రీనివాస్, కరుణాకర్, రామారావు, భువనేశ్వరి, కల్యాణి, దుర్గాభవాని, కుమారి, ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 29, వంకాయ 30, బెండకాయ 55, పచ్చి మిర్చి 65, బజ్జి మిర్చి 45, కాకరకాయ 42, బీరకాయ 40, క్యాబేజీ 18, బీన్స్ 85, క్యారెట్ 40, గోబి పువ్వు 30, దొండకాయ 28, చిక్కుడుకాయ 65, గోరు చిక్కుడు 50, బీట్‌రూట్ 28, క్యాప్సికం 78, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 26, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదు: బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): పాశమైలారం సిగాచి పరిశ్రమ ప్రమాదం, కూకట్‌పల్లి కల్తీకల్లు మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇటువంటి తరుణంలో ఈ నెల 15న తన జన్మదిన వేడుకలను జరుపుకోవడం లేదని, ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్‌ల సభ్యులు, అభిమానులు గుర్తించాలన్నారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

'దివ్యాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి'

నిజాంపేట, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ సభ్యులు డిమాండ్ చేశారు. బాచుపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ఆదివారం ఆ సంస్థ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి వెల్పుగొండ వెంకటస్వామి తన్నీరు చిరంజీవులు మాట్లాడుతూ,2016 దివ్యాంగుల చట్టంలో ఉన్న సదుపాయాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆగస్టు 13న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాగర్జనలో అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠోత్సవం



బాలానగర్ ఫిరోజ్‌గూడలో బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



బొడ్రాయికి అభిషేకం చేసిన తూము శైలేశ్, సప్పిడి శ్రీనివాస్ తదితరులు

కూకట్‌పల్లి, జూలై 13(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పరిధిలోని పలు డివిజన్‌లలో బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ఫిరోజ్‌గూడలో బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కూకట్‌పల్లి డివిజన్ పాపారాయుడు నగర్, ఫతేనగర్‌తో పాటు పలుచోట్ల జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మూసాపేటలో బొడ్రాయికి పూజలు..

కూకట్‌పల్లి, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం రెండవ ఆదివారం సందర్భంగా మూసాపేటలో బొడ్రాయి వద్ద ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొడ్రాయికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం సాక సమర్పించారు. ఈ పూజల అనంతరం బోనాల ఉత్సవాలను ప్రారంభిస్తామని, ఎన్నో ఏళ్లుగా ఈ ఆచారం కొనసాగుతుందని గ్రామస్థులు తెలిపారు. మూసాపేట పరిధిలో ఉన్న గ్రామ దేవతల బోనాలు ఈ నెల 17న జరగనున్నట్లు తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

బోనాల ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యుల సమావేశం

హైదర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా కూకట్‌పల్లి చిత్తారమ్మ తల్లి ఆలయంలో కార్యనిర్వహణ అధికారి అంజయ్య కమిటీ సభ్యులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులు కార్యనిర్వహణ అధికారికి సూచించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజయ్య, సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్‌రావు, సుదర్శన్, సీహెచ్ శ్రీనివాస్‌గౌడ్, బాలరాజ్, కృష్ణారావు, వెంకట్రావు, శ్రీనివాస్, రమేష్, రాజుయాదవ్, కృష్ణవేణి, సుజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



● గౌరీదేవిగా కనకదుర్గమ్మ

కేపీహెచ్‌బీ ఆర్‌ఫేజ్‌లోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని విజయ కనకదుర్గ అమ్మవారు గౌరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢమాసం పురస్కరించుకొని ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గాజులతో గౌరీ దేవిగా అలంకరించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి)

ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే బస్సుల వివరాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): జాతీయ, అంతర్జాతీయ ప్రయాణాలు చేసే వారితో పాటు ఎయిర్‌పోర్టులో పనిచేసే ఉద్యోగులకు పుష్పక్ ఏసీ బస్సులు ఎంతో సౌకర్యంగా ఉన్నాయి. 24/7 జేఎన్‌టీయూ నుంచి శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు ప్రతి అర గంటకు ఒక బస్సు చొప్పున అందుబాటులో ఉన్నాయి. ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1 సీతారామాంజనేయ స్వామి ఆలయం ముందు పుష్పక్ ఏసీ బస్టాపు ఉంటుంది. ఎయిర్‌పోర్టు ఉద్యోగులు, నేషనల్, ఇంటర్నేషనల్ ఫ్లైట్స్‌ను బట్టి ప్రతి 15, 30 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుంది. ప్రతిరోజూ తెల్లవారు జామున 3.50, 4.20, 4.50, 5.20, 5.35, 5.50.. ఉదయం 6.05, 6.20, 6.35, 6.50, 7.05, 7.20, 7.35, 7.50, 8.05, 8.20, 8.35, 8.50,9.05, 9.20, 9.35, 9.50, 10.05, 10.20, 10.35, 10.50, 11.05, 11.20, 11.35, 11.50.. మధ్యాహ్నం 12.05, 12.20, 12.35,12.50, 1.05, 1.35, 2.05, 2.20, 2.50, 3.05, 3.20, 3.35, 3.50, 4.05, 4.20, 4.35, 4.50, 5.05, 5.20, 5.35, 5.50.. సాయంత్రం 6.05, 6.20, 6.35, 6.50, 7.05, 7.20, 7.35, 7.50.. రాత్రి 8.05, 8.35, 8.50, 9.05, 9.20, 9.45, 10.05, 10.20, 10.35, 11.05,11.20, 11.35, 11,50.. అర్ధరాత్రి తర్వాత 12.05, 12.35, 1.05, 1.35, 2.05, 2.35, 3.20.



జేఎన్‌టీయూ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బయలుదేరుతున్న పుష్పక్ ఏసీ బస్సు

బస్‌పాస్, రిటర్న్ టికెట్ వివరాలు..

నెలవారీ బస్‌పాస్ రూ.5,310 తీసుకుంటే ఈ మార్గంతో పాటు సిటీలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో ఒక్క రూపాయి చెల్లించకుండా పుష్పక్ బస్‌పాస్ చూపించి ఉచితంగా ప్రయాణాలు చేయవచ్చు. అప్పుడప్పుడు ప్రయాణాలు చేసే వారు ఒక వైపు టికెట్ ధర రూ.300 ఉంది. అలా కాకుండా 10 రోజుల వ్యవధిలో తిరుగు ప్రయాణం ఉంటే మాత్రం రానుపోను టికెట్ ఒకేసారి తీసుకోవడం వల్ల రూ.60 డిస్కౌంట్‌తో రూ.540కే లభిస్తుంది. దీనికి తోడు ఎయిర్‌పోర్టు నుంచి సిటీలోకి వచ్చే పుష్పక్ బస్సులు దిగిన తర్వాత 3 గంటల పాటు సిటీలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు ఉంది.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి.గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్.రమేష్	9909732030
హైదర్‌నగర్- సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శరవాణి, ఏఈ	7337557252
మూసాపేట్ సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్- పాడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

బోరబండ స్టేషన్‌లో రైళ్ల రాకపోకల సమాచారం

అల్లాపూర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా(వయా సికింద్రాబాద్) వైపు వెళ్లే రైళ్ల సమయ సూచికలు, రైల్వే అధికారులు ఇచ్చిన సమాచారం. ++ గుర్తు కలిగిన ట్రైన్ సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. && గుర్తు కలిగినవి కొత్తగా, అంటే 20-04-2025 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు కావడం, సమయ సూచికలో మార్పులు వంటి వివరాల కోసం స్టేషన్ అధికారులను సంప్రదించగలరు.

లింగంపల్లి వైపు: ఉదయం 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12

మధ్యాహ్నం - 12:01&&

సాయంత్రం - 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++

రాత్రి - 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++

అర్ధరాత్రి - 00:17

ఫలక్‌నుమా వైపు(వయా బేగంపేట, సికింద్రాబాద్, కాచిగూడ, మలక్‌పేట):

ఉదయం- 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&

సాయంత్రం- 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36

రాత్రి- 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు: (వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీకపూల్)

ఉదయం- 07:20, 08:15, 10:05

సాయంత్రం- 16:20++&&, 17:30, 19:10

రాత్రి- 20:13, 29:25

మేడ్చల్‌కు (వయా బేగంపేట, సంజీవయ్య పార్కు, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, సఫిల్‌గూడ, రామకిష్టాపురం, అమ్ముగూడ, అల్వాల్, బొల్లారం, గుండ్లపోచంపల్లి, గౌడవల్లి):

ఉదయం- 10:26, సాయంత్రం- 18:46


ఘట్‌కేసర్‌కు (వయా ఫిరోజ్‌గూడ, సుచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి):

సాయంత్రం- 17:36

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): శ్రీరాంనగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శ్రీరామనగర్, సాయిచరణ్‌కాలనీ, ఇంద్రాహిల్స్, హెచ్ఎంటీహిల్స్‌లో విద్యుత్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అరుణసొసైటీ, జయనగర్, మాధవీనగర్‌లో విద్యుత్ ఉండదని అధికారులు వెల్లడించారు.

శ్రీనివాసుడికి తిరునక్షత్ర పూజలు


శ్రీనివాసుడి మూలవిగ్రహానికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

ఖైల్‌కాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): శ్రీనివాసుని తిరునక్షత్రం సందర్భంగా ఆదివారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. స్వామి వారి జన్మనక్షత్రం సందర్భంగా దేవాలయ గర్భాలయంలో సంప్రోక్షణ, స్వామివారి మూల విగ్రహానికి విశేష ఫలపంచామృతాభిషేకం, పుష్పార్చన, సహస్రనామార్చనలు, శ్రీ హోమం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి మహామండపంలో సుగంధపుష్పాలతో అలంకరించిన పీఠంపై ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి శ్రీనివాసుని దివ్యకల్యాణ మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకుడు కృష్ణమాచార్యులు, శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణ మహోత్సవంలో కార్మికులు, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

బోనాల ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యుల సమావేశం

హైదర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా కూకట్‌పల్లి చిత్తారమ్మ తల్లి ఆలయంలో కార్యనిర్వహణ అధికారి అంజయ్య కమిటీ సభ్యులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులు కార్యనిర్వహణ అధికారికి సూచించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజయ్య, సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్‌రావు, సుదర్శన్, సీహెచ్ శ్రీనివాస్‌గౌడ్, బాలరాజ్, కృష్ణారావు, వెంకట్రావు, శ్రీనివాస్, రమేష్, రాజుయాదవ్, కృష్ణవేణి, సుజాత, నాగమణి పాల్గొన్నారు.

చింతల్ డివిజన్ బీజేపీ నూతన కమిటీ నియామకం

కుత్బుల్లాపూర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): చింతల్ డివిజన్ బీజేపీ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడు రాజుచారి ఆధ్వర్యంలో సూరారంలో జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు డా.ఎస్.మల్లారెడ్డి నూతన ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాస్‌రెడ్డి, రాంసాయి యాదవ్, ఉపాధ్యక్షులుగా యాదిలాల్, నర్సింహగౌడ్, రాజ్‌కుమార్, శ్యామ్‌రెడ్డి, కోశాధికారిగా సంతోష్ గుప్తాలను ప్రకటించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం పని చేసే కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పటికీ ముందుండాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


కొండాపూర్ శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన వెంపటి హరిబాబుకు మంజూరైన రూ.60వేల సీఎం సహాయనిధి చెక్కును అతడి కుటుంబ సభ్యులకు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

- గచ్చిబౌలి, జూలై 13(ఆంధ్రజ్యోతి)

'దివ్యాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి'

నిజాంపేట, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ సభ్యులు డిమాండ్ చేశారు. బాచుపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ఆదివారం ఆ సంస్థ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి వెల్పుగొండ వెంకటస్వామి తన్నీరు చిరంజీవులు మాట్లాడుతూ,2016 దివ్యాంగుల చట్టంలో ఉన్న నదుపాయాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆగస్టు 13న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాగర్జనలో అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు.


బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తదితరులు


అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు


బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు


తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్‌నేత తదితరులు

వైభవంగా బోనాల సంబరాలు

ఖైల్‌కాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని పెద్దమ్మతల్లి దేవాలయంలో బెస్త గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ కార్యాలయం నుంచి దేవాలయం వరకు డప్పులు, పోతురాజుల విన్యాసాల నడుమ మహిళలు పెద్దఎత్తున బోనాలు తీసకెళ్లి పెద్దమ్మతల్లికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో పాల్గొన్న భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ పుష్పానగేష్ యాదవ్ పెద్దమ్మతల్లి దేవాలయంలో జరిగిన విశేషపూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు వారిని ఘనంగా సన్మానించి, గంగపుత్ర సంఘానికి ఒక దేవాలయం, కార్యాలయ నిర్మాణానికి సహకారం అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి


పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

తొట్టెల ఊరేగింపు..

హైదర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ మహాకాళినగర్‌లో బోనాల జాతర సందర్భంగా ఆశానగర్ దాతి రమేష్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత హాజరై ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానికులు నాగరాజు, శ్రీను, సూరిబాబు, శ్రీనివాస్, సత్యనారాయణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

తులసీనగర్‌లో..

హైదర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బోనాల పండుగ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసీనగర్, ఉజ్జయినీ మహాకాళినగర్‌లో వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్‌నగర్ కాలనీలో..

గచ్చిబౌలి, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఆదర్శ్‌నగర్ కాలనీలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. డివిజన్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్, రాజుముదిరాజ్, రాజేశ్వరమ్మ, డాకయ్యగౌడ్, స్థానికులు పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో..

రాయదుర్గం, జూలై 13(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి ఇందిరానగర్‌లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు చేసి ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సందీప్‌రెడ్డి, లింగంగౌడ్, పవన్‌కుమార్, నరేంద్రరెడ్డి, నరేష్‌రెడ్డి, సుమన్, ప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠోత్సవం

కూకట్‌పల్లి, జూలై 13(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పరిధిలోని పలు డివిజన్‌లలో బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ఫిరోజ్‌గూడలో బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కూకట్‌పల్లి డివిజన్ పాపారాయుడు నగర్, ఫతేనగర్‌తో పాటు పలుచోట్ల జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


బాలానగర్ ఫిరోజ్‌గూడలో బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు

మూసాపేటలో బొడ్రాయికి పూజలు..

కూకట్‌పల్లి, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం రెండవ ఆదివారం సందర్భంగా మూసాపేటలో బొడ్రాయి వద్ద ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొడ్రాయికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం సాక సమర్పించారు. ఈ పూజల అనంతరం బోనాల ఉత్సవాలను ప్రారంభిస్తామని, ఎన్నో ఏళ్లుగా ఈ ఆచారం కొనసాగుతుందని గ్రామస్థులు తెలిపారు. మూసాపేట పరిధిలో ఉన్న గ్రామ దేవతల బోనాలు ఈ నెల 17న జరగనున్నట్లు తెలిపారు.


సమావేశంలో పాల్గొన్న సంఘం సభ్యులు

కామాక్షి బ్రాహ్మణ సంఘం వార్షిక సమావేశం

హైదర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వార్షిక విస్తృతస్థాయి సమావేశాన్ని అభయాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కామాక్షి విద్యా పథకం 2025 సంవత్సరానికి ఉపకార వేతనాల దరఖాస్తుల పరిశీలన, ఆర్థిక వనరుల పంపిణీ వంటి అంశాలపై చర్చించారు. అనంతరం నిర్వహించిన అమెరికాకు చెందిన ప్రముఖ బాల కర్నాటక సంగీత నిపుణుడు అమోఘ సంకల్ప గాత్ర కచేరీ విశేషంగా ఆకట్టుకుంది. కార్తికేయ మృదంగం, వయోలిన్ రాజగోపాల్ సహకారం అందించారు. కార్యక్రమంలో జీఆర్‌కే మూర్తి, పార్వతి, సుధాకర్, వివేక్, శ్రీనివాస్, కరుణాకర్, రామారావు, భువనేశ్వరి, కల్యాణి, దుర్గాభవాని, కుమారి, ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.


కాలనీవాసులతో మాట్లాడుతున్న వీరేందర్‌రెడ్డి తదితరులు

కాలనీల్లోని సమస్యల పరిష్కారానికి కృషి

- మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి

నిజాంపేట జూలై 13 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీ, కావ్య ఎవెన్యూ రోడ్డు నం. 1లో అధికారులు, కాలనీ వాసులతో కలిసి ఆదివారం పర్యటించి అక్కడ నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. కార్య క్రమంలో డివిజన్ అధ్యక్షుడు రా జేందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్, మణికంఠ, శ్రీకాంత్, విజయ్‌కుమార్, భరత్ పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: ఎంపీ ఈటల

పేట్‌బషీరాబాద్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి కావాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాల్సిన అవసరముందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జీడిమెట్ల డివిజన్‌లోని గాంధీ విగ్రహం వద్ద 'సంకల్ప్ సే సిద్ధి' కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. ప్రకృతి ఎన్విరాన్మెంట్ సీఈఓ మూగ జయశ్రీ సహకారంతో 500 మొక్కలను ఆయన బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, ప్రకృతిని ప్రేమించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, అప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి రోజూ ఎక్కడో ఒక చోట మొక్కను నాట డం అలవాటు చేసుకోవాలన్నారు.


కొత్త కమిటీ సభ్యులతో కందాడి సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్

టీపీసీసీ లేబర్ సెల్ నూతన కమిటీ నియామకం

పేట్‌బషీరాబాద్, జూలై 13(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో టీపీసీసీ లేబర్ సెల్ నూతన కమిటీ నియామకాలను మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. జీడిమెట్ల డివిజన్ యాదిరెడ్డి కాలనీలోని ఆయన కార్యాలయంలో జరిగిన టీపీసీసీ లేబర్ సెల్ సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా దువ్వాడి తేజేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా చెవిటి శ్రీనివాస్, కంచ దుర్గయ్య, కొంపల్లి మున్సిపాలిటీ లేబర్ సెల్ అధ్యక్షుడిగా దండు నరేందర్ రాజును నియమించారు. వీరికి జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి నియామకపత్రాలు అందజేశారు. కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కొత్త కమిటీ సభ్యులకు వారు సూచించారు.కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బి.ప్రశాంత్‌గౌడ్, టీపీసీసీ లేబర్ సెల్ కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు కావలి గోపాల్ ముదిరాజ్, ఇబ్రహీం,పూర్ణచందర్‌రావు, నర్సింగ్ నాయక్, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ప్రధాన రహదారులు

- గుంతలతో అధ్వానంగా మారిన ఎంఐజీ కాలనీ రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, పాదచారులు
- పట్టించుకోని అధికారులు



ఎంఐజీ కాలనీ ప్రధాన రహదారిపై ఉన్న గుంతలు

ఖైల్‌కాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయాణించే ప్రధాన రహదారులు సైతం అధ్వానంగా మారాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీకాలనీ ఫేజ్1లో రహదారులపై ఏర్పడిన గుంతలు వాహనదారుల పాలిట శాపంగా మారాయి. గుంతలు ఏర్పడి నెలలు కావస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యధోరణిని అవలంబిస్తుండడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇటీవల కురిసిన వర్షాలతో రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. చినుకు పడితే చాలు చిత్తడిగా మారుతున్న రహదారులపై వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. వీధి దీపాలు సైతం సరిగా వెలగడం లేదు. ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతుండగా.. ప్రధాన రహదారులపై ప్రయాణించే వాహనదారులు, బాటసారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గుంతల్లో పడిన వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. విధి నిర్వహణ కోసం వెళ్లే ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు ఈ రహదారులపై వెళ్లడంతో సరైన సమయానికి చేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిత్యం ఇబ్బందులే..

ఎంఐజీకాలనీ బిచ్చారెడ్డి పక్కన ఉన్న ప్రధాన రహదారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. కాలేజీ బస్సులు, లారీలు, భారీ టిప్పర్లు నిత్యం రాకపోకలు సాగిస్తుండడంతో అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. వర్షం కురిస్తే నీరు గుంతల్లో నిలిచిపోతుండడంతో వాటిని గమనించలేని వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వర్షం వస్తే గుంతల్లో చేరిన బురదనీటితో చిన్నపాటి కాలువను తలపిస్తున్నాయి. దీంతో రాకపోకలు సాగించే వాహనాల పరుగుతో బురద నీళ్ల పక్కన వెళ్లే ప్రయాణికుల మీద పడడంతో తిరిగి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ రహదారికి గతంలో మరమ్మతులు చేపట్టినప్పటికీ, అవి నామమాత్రంగా చేపట్టడంతో పరిస్థితి ఎప్పటిలానే మారుతోంది. ఈ రహదారి మొత్తం ఇదే పరిస్థితి నెలకొంది. అనేక సార్లు స్థానికులు జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, రాకపోకలకు అడ్డంకిగా మారిన మట్టికుప్పలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వనమహోత్సవంతో మరింత పచ్చదనం

- 6 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధమైన అధికారులు
- సామాజిక వేత్తలు, ప్రజల సహకారంతో ముందుకు సాగనున్న అధికారులు


ప్రజలకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న మొక్కలు

గచ్చిబౌలి, జూలై 13(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోన్ పరిధిలో వనమహోత్సవం కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో నిత్యం వన మహోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం సుమారు ఆరు లక్షల మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. వాటిలో కొన్ని మొక్కలను ఆయా సర్కిళ్లలో కాంట్రాక్టర్లకు అప్పగించగా, వారు వాటిని నాటే కార్యక్రమాలు చేపడుతున్నారు. మరికొన్ని మొక్కలను ఆసక్తి గలవారికి ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచారు. మొక్కలపై ఆసక్తి ఉన్న సంక్షేమ సంఘాలు, సామాజిక వేత్తలను అధికారులు ప్రోత్సహిస్తున్నారు. మొక్కలు నాటేందుకు టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తి కావాల్సి ఉండగా ఇక్కడ పనిచేసిన డిప్యూటీ డైరెక్టర్ రెండు నెలల క్రితం ఏసీబీకి పట్టుబడ్డారు. అప్పటి నుంచి ఆయనస్థానంలో కొత్తవారిని నియమించలేదు. ఇటీవల జూపార్కులో విధులు నిర్వర్తిస్తున్న అమృతమ్మను శేరిలింగంపల్లి జోన్ జీవవైవిధ్య విభాగం డిప్యూటీ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. ఆమె బాధ్యతలు స్వీకరించడంతో వనమహోత్సవ ప్రక్రియ ప్రారంభమైంది.


నాటేందుకు సిద్ధంగా ఉన్న మొక్కలు

సర్కిళ్ల వారీగా సిద్ధంగా ఉన్న మొక్కలు

శేరిలింగంపల్లి జోన్‌లోని నాలుగు సర్కిళ్ల పరిధిలో నాలుగు నర్సరీలు ఉన్నాయి. వీటిల్లో 94,135 మొక్కలు పెద్దవి, 4,00,865 చిన్న మొక్కలు పెరుగుతున్నాయి. వీటిలో లక్ష 5000 మొక్కలు పంపిణీ చేయాలని, మిగిలిన వాటిని నాటించాలని అధికారులు నిర్ణయించారు. ఇలా జోన్ వ్యాప్తంగా శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరు-రామచంద్రాపురం, యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలో మొత్తం 6 లక్షల మొక్కలు నాటేందుకుప్రణాళికలు రూపొందించారు.

ఛిద్రమైన రోడ్లకు మోక్షమెప్పుడో?

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు



పేట్‌బషీరాబాద్, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను కొట్టే కారణంగా సోమవారం ఈ కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్‌లు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అయ్యప్ప కాలనీ, జాన్‌డీర్ ట్రాక్టర్ కంపెనీ, శ్రీదేవి బస్‌బాడీ, ఇండియన్ పెట్రోల్ బంక్, ఐజంట్, ఫారెస్ట్ అకాడమీ, కార్తీక వనం ప్రాంతాల్లో కరెంట్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అశోక ఫేజ్-2, చైనా బజార్, ముఖేష్ టీ స్టాల్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ పేర్కొన్నారు.

నేటి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి: డీసీ

కుత్బుల్లాపూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వరమే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం సర్కిల్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అత్యవసరమైన వాటిని వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని తర్వాత పరిష్కరిస్తామని డీసీ అన్నారు.



నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న మల్లారెడ్డి

చింతల్ డివిజన్ బీజేపీ నూతన కమిటీ నియామకం

కుత్బుల్లాపూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : చింతల్ డివిజన్ బీజేపీ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడు రాజుచారి ఆధ్వర్యంలో సూరారంలో జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు డా.ఎస్.మల్లారెడ్డి నూతన ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాస్‌రెడ్డి, రాంసాయి యాదవ్, ఉపాధ్యక్షులుగా యాదిలాల్, నర్సింహగౌడ్, రాజ్‌కుమార్, శ్యామ్‌రెడ్డి, కోశాధికారిగా సంతోష్ గుప్తాలను ప్రకటించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం పని చేసే కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పటికీ ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, ఉపాధ్యక్షుడు బక్క శంకర్‌రెడ్డి, కార్యదర్శి భరత సింహారెడ్డి, నాయకులు రాజా సదానంద్, భానుచందర్, పత్తి సతీష్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొత్త కమిటీ సభ్యులతో కందాడి సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్

టీపీసీసీ లేబర్ సెల్ నూతన కమిటీ..

పేట్‌బషీరాబాద్, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో టీపీసీసీ లేబర్ సెల్ నూతన కమిటీ నియామకాలను మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. జీడిమెట్ల డివిజన్ యాదిరెడ్డి కాలనీలోని ఆయన కార్యాలయంలో జరిగిన టీపీసీసీ లేబర్ సెల్ సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా దువ్వాడి తేజేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా చెవిటి శ్రీనివాస్, కంచ దుర్గయ్య, కొంపల్లి మున్సిపాలిటీ లేబర్ సెల్ అధ్యక్షుడిగా దండు నరేందర్ రాజును నియమించారు. వీరికి జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి నియామకపత్రాలు అందజేశారు. కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కొత్త కమిటీ సభ్యులకు వారు సూచించారు.కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బి.ప్రశాంత్‌గౌడ్, టీపీసీసీ లేబర్ సెల్ కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు కావలి గోపాల్ ముదిరాజ్, ఇబ్రహీం,పూర్ణచందర్‌రావు, నర్సింగ్ నాయక్, భాస్కర్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.



నూతన అధ్యక్షుడు లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఎర్రోళ్ల లక్ష్మణ్

పేట్‌బషీరాబాద్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీలోని అంబేడ్కర్ యువజన సంఘం వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఆదివారం ఎన్నికలు జరిగాయి. మొత్తం 92 ఓటర్లుండగా 88 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ పడగా, నత్తి నరహరికి 16 ఓట్లు, దేవేందర్‌కు 11 ఓట్లు రాగా ఎర్రోళ్ల లక్ష్మణ్‌కు 60 ఓట్లు వచ్చాయి. దీంతో కొంపల్లి అంబేడ్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఎన్నికైనట్టు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.

కాలనీల్లోని సమస్యల పరిష్కారానికి కృషి

- మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి



కాలనీవాసులతో మాట్లాడుతున్న వీరేందర్‌రెడ్డి తదితరులు

నిజాంపేట జూలై 13 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీ, కావ్య ఎవెన్యూ రోడ్డు నం.1లో అధికారులు, కాలనీ వా సులతో కలిసి ఆదివారం పర్యటించి అక్కడ నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాజేందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్, మణికంఠ, శ్రీకాంత్, విజయ్‌కుమార్, భరత్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సంఘం సభ్యులు

కామాక్షి బ్రాహ్మణ సంఘం వార్షిక సమావేశం

హైదర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వార్షిక విస్తృతస్థాయి సమావేశాన్ని అభయాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కామాక్షి విద్యా పథకం 2025 సంవత్సరానికి ఉపకార వేతనాల దరఖాస్తుల పరిశీలన, ఆర్థిక వనరుల పంపిణీ వంటి అంశాలపై చర్చించారు. అనంతరం నిర్వహించిన అమెరికాకు చెందిన ప్రముఖ బాల కర్ణాటక సంగీత నిపుణుడు అమోఘ సంకల్ప గాత్ర కచేరీ విశేషంగా ఆకట్టుకుంది. కార్తికేమ మృదంగం, వయోలిన్ రాజగోపాల్ సహకారం అందించారు. కార్యక్రమంలో జీఆర్‌కే మూర్తి, పార్వతి, సుధాకర్, వివేక్, శ్రీనివాస్, కరుణాకర్, రామారావు, భువనేశ్వరి, కల్యాణి, దుర్గాభవాని, కుమారి, ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

- సూరారం, గాజులరామారం డివిజన్లలో గుంతలు పడి అధ్వానంగా మారిన రోడ్లు
- రాకపోకలకు జనం అవస్థలు
- మరమ్మతులపై దృష్టి పెట్టని అధికారులు

షాపూర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఛిద్రమైన రోడ్లకు మరమ్మతులు ఎప్పుడు చేస్తారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం, గాజులరామారం డివిజన్ల పరిధిలోని నెహ్రూనగర్, మార్కండేయనగర్, హెచ్‌ఏఎల్ కాలనీ, సంజయ్‌గాంధీనగర్, కళావతినగర్‌ల్లో అంతర్గత రోడ్లు ఛిద్రమై రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లుతోంది. గుంతలు పడిన ఈ రోడ్లలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. వీటికితోడు చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమయమై ఎక్కడ గుంత ఉందో తెలియని దుస్థితి నెలకొంటోంది. నెలలు, సంవత్సరాల తరబడి రోడ్లు పాడైపోయి ఉన్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఇటువైపు తొంగి చూడకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో తప్పా మిగతా రోజుల్లో పేదల బస్తీలు మీకు కనిపించవా? అంటూ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల తీరును ఎండకడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు సూరారం, గాజులరామారం డివిజన్ల పరిధిలోని రోడ్లకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.



నెహ్రూనగర్‌లో గుంతలు పడిన రోడ్డు



హెచ్‌ఏఎల్ కాలనీలో ధ్వంసమైన రోడ్డు



అమ్మవారి దర్శనానికి వెళ్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు తెలియజేయాలి

దుండిగల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రాబోయే తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం శంభీపూర్ గ్రామంలో జరిగిన ఆషాఢ బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు , మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



మొక్కను నాటిన ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి: ఎంపీ ఈటల

పేట్‌బషీరాబాద్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి కావాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాల్సిన అవసరముందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జీడిమెట్ల డివిజన్‌లోని గాంధీ విగ్రహం వద్ద 'సంకల్ప్ సే సిద్ధి' కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. ప్రకృతి ఎన్విరాన్మెంట్ సీఈఓ మూగ జయశ్రీ సహకారంతో 500 మొక్కలను ఆయన బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, ప్రకృతిని ప్రేమించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, అప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి రోజూ ఎక్కడో ఒక చోట మొక్కను నాటడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భరతసింహారెడ్డి, గీతామూర్తి, విగ్నేష్, గిరివర్ధన్‌రెడ్డి, శేఖర్‌యాదవ్, ఎంఎస్ వాసు, శివాజీ, నటరాజ్ గౌడ్, జోగిని రాజు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



గౌరీదేవిగా కనకదుర్గమ్మ

కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన విజయ కనకదుర్గ అమ్మవారు గౌరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢ మాసం పురస్కరించుకొని ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గాజులతో గౌరీదేవిగా అమ్మ వారిని అలంకరించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, జూలై 13(ఆంధ్రజ్యోతి)



దుర్గాదేవిని దర్శించుకున్న కూన శ్రీశైలంగౌడ్

అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలి: కూన

దుండిగల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : ఆదిపరాశక్తి దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీలోని దుర్గాదేవి ఆలయంలో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం కండ్లకోయ సాయిగీతా ఆశ్రమం పీఠాధిపతి సాయికుమార్ బాబా ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్, ప్రభాకర్‌రెడ్డి, కావలి గణేష్ , లింగంగౌడ్ పాల్గొన్నారు.

చిత్తారమ్మదేవిని దర్శించుకొన్న మాజీ ఎమ్మెల్యే

షాపూర్‌నగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): గాజులరామారంలోని చిత్తారమ్మ ఆలయంలోని అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆదివారం దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మేరు కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ మేరుకుల రాష్ట్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. తమ ప్రాంతంలో జరిగే బోనాల వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఈ సందర్భంగా పలువురు ఆయనకు ఆహ్వానపత్రాలు అందజేశారు.



కిందికి వేలాడుతున్న ట్రాఫిక్ సిగ్నల్



అయోమయంతో ఇష్టానుసారంగా వెళ్తున్న వాహనదారులు

ముందుకు వెళ్లాలా.. వద్దా?

- ఉషోదయ టవర్స్ ముందు పాడైపోయిన సిగ్నల్స్
- అయోమయానికి గురవుతున్న వాహనదారులు

కుత్బుల్లాపూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉషోదయ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నళ్లు పని చేయక వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. గాజులరామారం నుంచి వచ్చే వాహనాల కోసం ఉషోదయ టవర్స్ ముందు ఒక సిగ్నల్, యూఎంసీసీ కమాన్ వద్ద మరొక సిగ్నల్ అమర్చారు. అయితే ఉషోదయ టవర్స్ ముందు ఏర్పాటు చేసిన సిగ్నల్‌ను రోడ్డు విస్తరణ పనుల్లో తొలగించి తిరిగి అమర్చ లేదు. దీంతో కమాన్ వద్ద ఉన్న సిగ్నల్ తోనే అధికారులు నెట్టుకొస్తున్నారు. అయితే ఇటీవల ఆ సిగ్నల్ కూడా కిందికి వేలాడుతూ సరిగా కన్పించకపోవడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇష్టం వచ్చినట్టు వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారని, సిగ్నళ్లను సరిగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



దుండిగల్ గ్రామంలో ఆదివారం జరిగిన దుర్గమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొని పూజలు నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చినంగి వెంకటేశం ముదిరాజ్ తదితరులు.

- (దుండిగల్, ఆంధ్రజ్యోతి)

'దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి'

నిజాంపేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ సభ్యులు డిమాండ్ చేశారు. బాచుపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ఆదివారం ఆ సంస్థ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి వెల్పుగొండ వెంకట స్వామి తన్నీరు చిరంజీవులు మాట్లాడుతూ,2016 దివ్యాంగుల చట్టంలో ఉన్న సదుపాయాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దివ్యాంగుల సమస్య లను పరిష్కరించాలని కోరారు. ఆగస్టు 13న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాగర్జనలో అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో ఏ-బ్లాక్ అధ్యక్షుడు బాల బ్రహ్మచారి, 2వ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ రాజు, నర్సింహ, ఆనంద్, లాజర్, సురేందర్, రవి, పాండు, దివ్యాంగులు పాల్గొన్నారు.

పనికిరాని బోరింగ్‌లతో ప్రమాదాలు


- రోడ్డు పక్కన ఉపయోగం లేని చేతి పంపులు
- రాత్రిపూట ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- తొలగించాలని అధికారులను కోరుతున్న స్థానికులు

కుత్బుల్లాపూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : ఒకప్పుడు తాగునీటి అవసరాల కోసం ప్రజలు బోరింగ్(చేతిపంపు)లపై ఆధారపడేవారు. దశాబ్దాల క్రితం ప్రతి బస్తీలో ప్రభుత్వం ఒకట్రెండు చేతి పంపులను వేయించేది. అయితే, మారుతున్న కాలంతో పాటు ఆర్థిక స్థితిగతుల్లో మార్పు రావడంతో ప్రతి ఇంటికో బోరుబావిని తవ్వించుకుంటున్నారు. ప్రభుత్వం కూడా ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చింది. ఈ నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో మినహా చాలా చోట్ల చేతి పంపుల ఉపయోగం లేకుండా పోయింది. కొన్ని కాలనీల్లో నిరుపయోగంగా ఉన్న చేతి పంపులు శిథిలమై రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారాయి.



భగత్‌సింగ్‌నగర్ రోడ్ నం.16 వద్ద పాడైపోయిన బోరింగ్

- గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌లో పదుల సంఖ్యలో చేతి పంపులుండేవి. కొన్నింటికి మోటర్లను బిగించి ట్యాంకర్లకు అమర్చడం ద్వారా పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. కొన్నింటిలో మాత్రం నీరు సరిగా రాకపోవడంతో నిరుపయోగంగా మారింది. భగత్‌సింగ్‌నగర్‌లో రోడ్ నెంబర్ 16తో పాటు ఏటీఎంల వద్దనున్న చేతిపంపులు పాడైపోయాయి. రోడ్డు పక్కన ఉండటంతో రాత్రి సమయంలో వాహనదారులు వాటిని ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెప్తున్నారు



ఏటీఎంల వద్ద నిరుపయోగంగా ఉన్న చేతిపంపు

- నిరుపయోగం ఉన్న వాటిని తొలగించాలని అనుకున్నా.. ప్రభుత్వం వేయించినవి కావడంతో తొలగించేందుకు వెనుకడుగు వేస్తున్నామని, సంబంధిత అధికారులు స్పందించి పాడైన చేతిపంపులను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



ఫిరోజ్‌గూడలో బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠోత్సవం

కూకట్‌పల్లి, జూలై 13(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పరిధిలోని పలు డివిజన్లలో బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ఫిరోజ్‌గూడలో బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కూకట్‌పల్లి డివిజన్ పాపారాయుడు నగర్, ఫతేనగర్‌తో పాటు పలు చోట్ల జరిగిన బోనాల ఉత్సవాలకు హాజర య్యారు. దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.